సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 11 డిసెంబర్ 2023 : పేజీలు 11

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలి

-పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి



**రాయచోటి, మేజర్ న్యూస్:** జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లం రెడ్డి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిలో ఏర్పాటు చేసిన 'రాయలసీమ అభివృద్ధి,సమస్యలపై చర్చగోష్టి, రౌండ్‌టేబుల్ సమావేశానికి లక్ష్మణ్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం వేంపల్లి నుండి తిరుపతికివెళ్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు,పిసిసి రాష్ట్ర మిగతా 2లో



# తంబళ్లపల్లి టిడిపి ఎమ్మెల్యే ఎవరికి?

- అనిపిరెడ్డి కుటుంబం మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ.. ప్రవీణ్ కుమార్ రెడ్డి!!
- మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్!!
- పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి!!
- తర్జనభర్జనలో టిడిపి నాయకులు...



మాజీ ఎమ్మెల్యే ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే ఏవి లక్ష్మి దేవమ్మ..



మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ యాదవ్



పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎ.వీ. ప్రవీణ్ కుమార్ రెడ్డి మళ్ళీ టిడిపిలో యాక్టివ్ కానున్నరా...??? ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా హఠాత్తుగా ప్రవీణ్ కుమార్ రెడ్డిని కలవడం హాట్ టాపిక్‌గా మారింది...త్వరలోనే ప్రవీణ్ కుమార్‌రెడ్డి టిడిపిలో చేరనున్నారనే సమాచారం... తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మళ్ళీ టిడిపిలో యాక్టివ్ కానున్నారనే సమాచారం ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపిలో మళ్ళీచేరుతారు అనే చర్చలు రాజంపేట పార్లమెంటు పరిధిలో హాట్‌టాపిక్.. ఈ నేపథ్యంలో మదనపల్లె మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాషా శనివారం రాత్రి ప్రవీణ్ కుమార్ రెడ్డి ని కలవడం చర్చనీయాంశం అయింది... ప్రవీణ్ కుమార్ రెడ్డి తో సమావేశమై పార్టీలో చేరే అంశంపై షాజహాన్ బాషా చర్చలు జరిపినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది... తంబళ్లపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి ని తిరిగి టిడిపిలో యాక్టివ్ చేయడానికి షాజహాన్ బాషా ప్రయత్నం చేయడంలో సఫలంఅయ్యారనే చర్చలు వినిపిస్తున్నాయి. తంబళ్లపల్లె మాజీ శాసనసభ్యులు జి శంకర్ యాదవ్ గతంలో టిడిపితరుపున పోటీచేసి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిపై ఓటమిచవిచూశారు. అప్పటినుండి ఇప్పటిదాకా తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపడుతూ వస్తున్న కొంతమంది టిడిపి నాయకులు ఆయనపై అసంతృప్తితో టిడిపి టికెట్ ఆయన కేటాయించిన గెలవలేమని భావనతో ఉన్నారు.జి. శంకర్ యాదవ్ మాత్రం నూటికి నూరు శాతం మనకే టికెట్ వస్తుందని తన అనుచరులకు కరాకండిగా చెప్తున్నారు. పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును మరియు నారా లోకేష్ బాబు కలిసిన విషయం విధితమే.. మొరుసు కాపు రెడ్డి ఒక్కలిగ సామాజిక వర్గానికి చెందిన జయ చంద్రరెడ్డి విశేషమైన బంధువర్గంతో పాటు మొరుసు సామాజిక వర్గంలోకూడా ఆదరణ ఉందని నియోజకవర్గంలోపార్టీ ఆవిర్భావం నుంచి మిగతా 2లో

# జగన్ పాలనతో రాష్ట్రం సర్వనాశనం



-ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు అప్పులు

-పంట నష్ట రైతులను ఆదుకునే పరిస్థితి లేదు

-ఈ ప్రభుత్వ దుర్మార్గ అక్రమ అరెస్టులను న్యాయవాదులు తిప్పి కొట్టారు

-న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప మేజర్ న్యూస్:** వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడుగా జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన చేస్తారని, ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, పరిపాలన అవగాహన రాహిత్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. జియాన్‌వ్యాయామ కళాశాలలో ఆదివారం టిడిపి న్యాయవిభాగం ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిఎస్ మూర్తి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే, ప్రతిపక్షాలను లేకుండా చేయాలని, టిడిపి మిగతా 2లో





## భారత సంకల్ప యాత్ర

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** దేశ వ్యాప్తంగా ప్రజలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియచేయు కార్యక్రమంలో భాగంగా నేడు జమ్మలమడుగు నియోజవర్గం జమ్మలమడుగు మండలంలోనిశేషారెడ్డి పల్లె గ్రామం కు చేరుకున్న వికసిత భారత్ సంకల్పయాత్రరథం. మాజీమంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు సి ఆదినారాయణ రెడ్డి గారి మరియు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు డాక్టర్ సి.రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తరుపున ఎంపీడీవో ఇంచార్జ్ జ్ఞాన సుందరమ్మ,హెల్త్ ఆఫీసర్ దీపిక,వెలుగు ఏపిఎం గురుకుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్ర శేఖర్ రెడ్డి, హౌసింగ్ రాజేశ్వరి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరసింహులు అలాగే బిజెపి నుండి జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య, రాయలసీమ మైనార్టీ మోర్చా జోనల్ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ, శేషారెడ్డి పల్లె సర్పంచ్ గురుశేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

### - కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 11న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం - స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రూపయ్యా నీ ప్రయాణం ఎటుయ్యా, ఎటు తేల్చుకోలేక పోతున్న అభిమానులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో అత్యంత కీలకమైన రాజకీయవేత్తగా ముక్కా రూపానంద రెడ్డికి పేరుంది. అయితే ఈ క్రమంలో రెండు నెలల నుండి ఆయన పార్టీ మారుతున్నారని ఆయన అనుచరులలో వాతావరణం నెలకొంది. నియోజకవర్గంలో నీతి రాజకీయాలకు పెట్టింది, పేరుగా పనిచేసే నాయకత్వ లక్షణాలు రూపానందరెడ్డి కి అక్షరాల ఉన్నాయని ఆయన అనుచరులలో ఒక ఆలోచన ఉంది.ఏది ఏమైనాప్పటికీ ఈనెల 15న నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లాకు రానున్న సందర్భంలో ఈ చిక్కుముడి విడిపోనుందని ఆయన అనుచరులు అంటున్నారు. రానున్న సారత్రిక ఎన్నికలలో రూపానందరెడ్డి సత్తా ఏంటో చూపించాలని ఆయన అనుచరులు నిత్యం కోడూరు పట్టణంలో చర్చ జరుగుతున్నది. ఈనెల 15వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత రాకతో కొంతవరకు రూపానంద రెడ్డి భవిష్యత్తు బయటపడే అవకాశం మెండుగా ఉంటుందని ఐదు మండలాల్లో కీలక రాజకీయ అంశంగా చర్చ జరుగుతుంది.

## ప్రారంభ సమయానికి పనులు పూర్తి చేయండి

### -ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలో డిసెంబర్లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని అధికారులకు మరియు గుత్తేదారులకు అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. మార్కెట్లో కొత్తగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ డిసెంబర్‌లో సీఎం పర్యటన సందర్భంగా పలు ప్రారంభోత్సవాల నేపథ్యంలో కాంప్లెక్స్ నిర్మాణ పనులను పులివెందుల ఓ ఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పులివెందుల



మున్సిపల్ చైర్మన్ డాక్టరు వల్లపు వరప్రసాద, స్టేట్ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆర్ అండ్‌బి అధికారులు మున్సిపాలిటీలు ఏఈలు, కాంట్రాక్టర్ కౌన్సిలర్ కోడిరమణ కాంప్లెక్స్‌ను పరిశీలించి తగుసూచనలు సలహాలను అందించారు.

## జగన్ పాలనాదక్షతకు నిదర్శనం సచివాలయ వ్యవస్థ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** జగన్ పాలనాదక్షతకు నిదర్శనం సచివాలయ వ్యవస్థ అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని చౌడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనా దక్షతకు గ్రామ, సచివాలయ వ్యవస్థ నిదర్శనమని, దేశ వ్యాప్తంగా ఇలాంటి విజయవంతమైన వ్యవస్థ ను వైసీపీ ప్రభుత్వమే ప్రవేశ పెట్టిందని వివరించారు. దళారీ వ్యవస్థ, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగే అవస్థను దూరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జె సి ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, ప్రొద్దుటూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్తల ఓబుల్ రెడ్డి, చౌడూరు గ్రామ సర్పంచ్ చంద్రుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిలంకూరు పార్వతమ్మ, బోరెడ్డి, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

### -రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఈనెల 12న రాజంపేట నియోజకవర్గంలో నిర్వహించబోయే బస్సు యాత్రను విజయవం తం చేద్దామని రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున్రెడ్డి అన్నారు, ఆదివారం ఆయన వీరబల్లి మండలంలోని ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాద్ రెడ్డి మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి ల నివాసంలో నాయకులు కార్యకర్తలతో కాసేపు సమావే శమై బస్ యాత్ర గురించి



మాట్లాడుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన బస్సు యాత్రను నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల్లో విజయవంతం చేయాలని వారికి సూచించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని నాయకులు కార్యకర్తలు కు ఆయన చూపించారు.

## తంబళ్లపల్లె టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఎవరికి?

**(మొదటి పేజీ తరువాయి)** అమితమైన అభిమానం కలిగిన కార్యకర్తలు కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశమే అని నియోజకవర్గంలో ప్రత్యర్థులు సైతం ఒప్పుకుంటారు. ఇటువంటి అనుకూల వాతావరణంలో అక్కడ ప్రజల్లో పార్టీ పట్ల విపరీతమైన అభిమానం తన మీద ఉన్న ప్రేమ వాత్సల్యాలు బలంగా నాటుకొని ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ క్యాడర్ను అందరిని మీ ఆదేశాలతో కలుపుకొని పార్టీ ప్రతిష్టతకు పార్టీ విజయకేతనం ఎగురవేసేందుకు కృషి చేస్తానని మాకు ఒక్క అవకాశం ఇవ్వాలని లోకేష్ కు వివరించడం జరిగింది .. లోకేష్ కూడా అన్ని శ్రద్ధగా విని సానుకూలంగా స్పందించారు .ఇంతకు మునిపే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను కూడా జయ చంద్రారెడ్డి కలవడం జరిగింది.అయిన కూడా జయచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించారు...రాబోయే రోజుల్లో తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయో వేచి చూడాలి...

## జగన్ పాలనతో రాష్ట్రం సర్వనాశనం

**(మొదటి పేజీ తరువాయి)**నాయకులను ఆక్రమ అరెస్టులతో జైళ్లకు పంపడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశం హయాంలో స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమ అరెస్టుతో జైలుకు పంపితే, న్యాయస్థానాల్లో వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాన్ని న్యాయవాదులు తిప్పి కొట్టారని చెప్పారు. రాజ్యాంగాన్ని అమలు పరిచే వారే న్యాయ వాదులని, ధర్మం, న్యాయం ఉండబట్టే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ల చెల్లింపులకు గతిలేక, అప్పులు చేసే దౌర్భాగ్య స్థితికి రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయన ఎత్తి చూపారు. ఒకపక్క కరువు, మరో పక్క తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదన్నారు. ముందస్తుగా తుఫాన్ పరిస్థితులను ఎదుర్కొనే పరిజ్ఞానం కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబెట్టారు. రాష్ట్ర విభజనతో 16 వేల కోట్ల లోటు బడ్జెట్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు లోటును అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు చేయించారని ఆయన చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్క న్యాయవాది టిడిపి గెలుపుకు రెడ్డప్ప గారి మాధవికి విజయం చేకూర్చాలని ఆయన న్యాయవాదులను కోరారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ టిడిపి హయాంలో, ఇప్పటి వైకాపాలనలో కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఎంతో వ్యత్యాసం ఉందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, రకరకాల పన్నుల భారాన్ని ప్రజల పై పెనుబారం మోపిందని ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక తీరుపై ఆమె నిప్పులు చెరిగారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని, చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, సబ్సిడీ రుణాలు అందివ్వడంతోపాటు, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని ఆమె గుర్తు చేశారు. విదేశీ విద్యకు ఆర్థిక సాయం అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఒక్క రోడ్డు సౌకర్యంగా లేదని, కనీసం డ్రైనేజీ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, పట్టించుకునే వారే లేరన్నారు. బాధ్యతారహితంగా పాలకులు వ్యవహరిస్తే, ఇంటికి సాగనంపడం ఖాయమని ఆమె హెచ్చరించారు. ముందుగా అక్కడికి చేరుకున్న శ్రీనివాసరెడ్డి, మాధవి లకు ఘనస్వాగతం పలికి, దృశ్యాలు వా కప్పి పూలమాలలు వేసి న్యాయవాదులు సత్కరించారు .ఈ ఆత్మీయ సమావేశంలో మాజీ పీపీ గుర్రప్ప, జింక సుబ్బరాయుడు, ఓబులేసు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి)**మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి వాహనాన్ని స్థానిక చిత్తూరు-రాయచోటి బైపాస్ రోడ్డులో ఆపి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో తులసిరెడ్డి మాట్లాడుతూ నిన్న, కర్ణాటక, నేడు తెలంగాణ, రేపు ఆంధ్రప్రదేశ్ లో విజయకేతనం ఎగరవెయ్యలని ఆయన అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అరు సూత్రాలైన రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ,గడప,గడపకి తీసుకెళ్లి, రాయచోటి యందు వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అల్లాబకస్, డెలికేట్ ఎస్ఎండి గౌస్, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, మహబూబ్ భాష, మాజీ కార్యదర్శి ఖదీర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఖాదర్, మాజీ సేవాదళ్ మండల అధ్యక్షుడు నాగమునిరెడ్డి, మదనపల్లిరామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి,ఉత్తన్న,అమర్,వెంకటేష్, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా యస్ఐపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేసే మహిళా యస్ఐ హైమావతి అర్ధరాత్రి విధుల్లో ఉండగా ఆమెపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు డిమాండ్ జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా ఇసుకను కొల్లగొడుతున్నారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు ఆపాలని ఆదేశించిన పట్టించుకోకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా వేసవిలో పెన్నానది పరివాహక ప్రజలకు త్రాగునీరు లేకుండా రైతులకు సాగునీరు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతోందని జమ్మలమడుగు మండలం గూడెంచెరువు,అంబవరం గ్రామాల్లో గ్రావెల్, ఎర్రమట్టి యదేచ్చగా తవ్వుకొని అమ్ముకుంటుంటే రెవిన్యూ మరియు యస్ ఈ బి అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఇసుకాసురులపై కఠిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులు కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర సుధాకర్, చెవిటీ నాగరాజు, చంటి, కులాయ్, షఫీ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబుతోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

**- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** చంద్రబాబుతోనే ఏపీ ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజక వర్గం,నిమ్మనపల్లి మండలం నందు ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు పుర్ర వెంకటరమణ అధ్యక్షతన బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబులు హాజరు కాగా రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి ,మదనపల్లి మండల మాజీ అధ్యక్షులు,జీకే వెంకటరమణ, నిమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ రెడ్డన్న,గండికోట గణేష్,మార్పూరి మహేష్,భాస్కం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్, మధుబాబులు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం,యువగళం పేరుతో 20 లక్షల మంది యువతకు ఉపాధి,బీసీలకు రక్షణచట్టం ఇంటింటికి సురక్షిత మంచినీరు,మహాశక్తి పథకం ఇలాంటి అనేక పథకాలతో మినీ మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.ఈ మేనిఫెస్టో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం-జనసేన పార్టీలను గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు.

## నేడు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం పరిధిలోని గ్రామ సచివాలయములలో 11వ తేదీ నుండి 13వ తేది వరకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించబడుతుందని కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకముల లబ్ధి ఫలములు వివరములు కలిగిన డిస్ ప్లే బోర్డు ను ఆవిష్కరించడం మరియు ప్రజలకు ప్రభుత్వ సందేశము వివరించడం జరుగుతుందని సోమవారం ఉ" 10 దేవులచెరువు పంచాయతీ,మధ్యాహ్నం 2 గం" వేపూరికోట, మంగళవారం ఉ" 10:30 ములకల చెరువు-1మధ్యాహ్నం 3 గం" - పెద్దపాళ్యెం,బుదవారం ఉదయం 10:30 గం" సొంపల్లి - 1మధ్యాహ్నం 2 గం" - సొంపల్లి -2 జరుగుతుందని కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి , మరియు మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు హాజరై కార్యక్రమంం విజయవంతం చేయాలని ఎంపీడీవో అశ్విని తెలిపారు.

## 16న టెన్నికాయిట్ ఎంపికలు

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనడానికి వైఎస్ఆర్ జిల్లా జట్టును 16వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు డియస్ఏ క్రీడా మైదానంలో ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా టెన్నికాయిట్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 15 సంవత్సరాల నిండిన పురుష మహిళల క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చని మంజు పేర్కొన్నారు.. డిసెంబర్ 28 29 30 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.. రవాణా చార్జీలు ట్రాన్స్పోర్ట్ అలివేన్సులు అసోసియేషన్ భరిస్తుందని పేర్కొన్నారు.. ఒరిజినల్ ఆధార్కార్డు రెండు ఫొటోస్తో హాజరు కావాలని కోరారు.

# మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో విస్తృత పోలీసులు

**-కార్డెన్ సర్చ్ లో పదివేల లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం..**

**-దాడుల వివరాలను వెల్లడించిన మదనపల్లి కేశప్ప...**



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి పోలీస్ సబ్డివిజన్లో ఆదివారం ఉదయం మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గంలలోని నక్కల దీన్నే తండా, నారమాకుల తండా, ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రమరెడ్డి వారిపల్లి కాలనీ. మొలకల చెరువు సర్కిల్ పరిధిలోని పెద్దమండెం మండలం బండ కింద పల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో తమ అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించి సుమారు 150 లీటర్ల నాటు సారా, అలాగే సారా తయారీకి ఉపయోగించే 15 బస్తాల సారా తయారీకి ఉపయోగించే తుమ్మ చెక్క, నల్లబెల్లం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. రికార్డులు సక్రమంగా లేని 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని. సుమారు 10,0ఓ లీటర్ల నాటు సార ఊటను ధ్వంసం చేసినట్లు కేశప్ప తెలియజేశారు.ఇప్పటికే తమ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పలుసార్లు అక్రమ నాటుసార స్థావరాలపై దాడులు చేసి కొంతమందిని అరెస్టు చేసి రిమాండ్ కూడా పంపినామని.నాటు సారా తయారీదారులు మరియు అమ్మకం దారులపైకేసులు నమోదు చేసి రిమాండ్కు పంపడమే కాకుండా వారిపై షీట్స్ కూడా ఓపెన్ చేయడం జరిగిందని.మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.కొంతమంది చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు వారికి జిల్లా బహిష్కరణ కూడా చేయడం జరిగిందని.అక్రమ నాటుసారా తయారీదారులు తమ పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను ఏ వాహనాన్ని కూడా ఉంచుకోరాదని.సైబర్ క్రైమ్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్డెన్ సెర్చ్ దాడుల్లో మదనపల్లి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ టూ టౌన్ .తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్.రూరల్ ఇన్స్పెక్టర్ శివాంజనేయులు.మొలకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి మధు.సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు మరియు సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమండ్యం గిరిజన తండాలో

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని ముసలీకుంట రెవెన్యూ గ్రామపరిదిలో ఆదివారం వేకువజామున గిరిజన తాండలో అన్నమయ్య జిల్లా ఎస్పి వి కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లె డిఎస్పి సూచనల మేరకు ములకలచెరువు సీఐ తమ్మిశెట్టి మధు ఆధ్వర్యంలో కార్డాన్ సర్చ్ నిర్వహించారు,ఈ కార్డెటన్ సర్ఫో 7 ద్విచక్రవాహనాలు, స్వాధీనం చేసుకొన్నారు, అలాగే1000 లీటర్ల సారా ఊట ధ్వంసం చేశారు,40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మధు విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో సారావిక్రయాలు,, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాల కు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు, గ్రామాల్లో సారా నివారణ కోసం ప్రత్యేక టీంఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దమండ్యం ఎస్ఐ రామంజనేయుడు, ములకల చెరువు ఎస్ఐ గాయత్రి, పిటీఎం ఎస్ఐ రవీంద్ర, తంబళ్లపల్లి ఎస్ఐ లోకనాథ్ రెడ్డి, ఏఎస్ఐ ఇషాక్, భాస్కర్ నాయక్ ,పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యసేవలు అందించిన అమీలి యోహాస్పిటల్



**రాజుపాళెంమేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఏదో రకంగా సేవ చేయాలనే ఉద్దేశంతో ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ఫౌండర్ మహమ్మద్ ఉమర్ ముందుకు వచ్చారు ఆదివారం రాజుపాళెం మండలం కొర్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. కర్నూలు లోని అమీలియో హాస్పిటల్ వైద్యులు సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనిక్, ఆర్థోపెడిక్, కంటికి సంబంధించిన వైద్య సేవలు అందించారు. గుండెకు సంబంధించిన వైద్య సేవలో భాగంగా 2డి, ఈకో ఈసీజీ పరీక్షలు చేశారు. అలాగే కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించి వారికి అవసరమైన మందులను కూడా అందించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్యులు ప్రశాంతి, గైనిక్ వైద్యులు ఆస్మా ప్రజలకు వైద్య సేవలు అందించారు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న అమీలియో హాస్పిటల్ వైద్య బృందం సిబ్బందికి మహమ్మద్ ఉమర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల జాతీయ బీసీ సమాఖ్య సంఘం అధ్యక్షులు రామసుబ్బయ్య, కార్యదర్శి మహమ్మద్ అలీ, శనివారపు సుబ్బరాయుడు, ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ కార్యదర్శి మహబూబ్ షరీఫ్, జిలాని భాష, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వామ్మో ఉల్లి ధరలు పైపైకే...

**-రేషన్ కార్డు ద్వారా ఉల్లిని పంపిణీ చేయాలి**

**-కిలో ఉల్లి రూ 100 పై మాటే...**

**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్:** రోజురోజుకీ మార్కెట్లో ఉల్లి ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఆవేదన లో ఉన్నారని కూరగాయల మార్కెట్ కు వెళ్లే సామాన్య ప్రజల సైతం వాపోతున్నారు. మొన్నటివరకు కిలో ఉల్లి 40 నుంచి 60 రూపాయలు అదే విధంగా మొదటి రకం ఉల్లి 70 రూపాయల వరకు ధర పలికేది ప్రస్తుతం మొదటి రకం ఉల్లిపాయలు మార్కెట్లో కిలో వంద రూపాయలు ధర తో పోలిస్తే చికెన్ అరకిలో వస్తుందని చెబుతున్నారు. దీంతో సామాన్య ప్రజలు ఉల్లి నీ కొనేందుకు మార్కెట్ కి వెళ్లిన కిలోకొనే వాళ్ళు అరకిలో అరకిలో కొనేవారు కాల్ కిలో కొనాల్సిన పరిస్థితి నెలకొందని పాబోతున్నారు మరికొందరైతే ఉల్లిపాయలు ధరలు ఎక్కువ ఉండడంతో ఉల్లిపాయల్ని కొనడం లేదని మరికొందరు చెబుతున్నారు. ఏదిఏమైనా ఉల్లిపాయల ధరలు తగ్గకపోవడంతో ఇలాగే ఉంటే ఉల్లిపాయలు కిలో 200 చేరే పరిస్థితులు ఉన్నాయని మార్కెట్లో దుకాణదారులు చెబుతున్నారు, ఉల్లిపాయలు దిగుబడి కావడం లేదని పంట ఇతర ప్రాంతాల్లో అసలు పెట్టకపోవడంతో అన్నమయ్య జిల్లాలో ఉల్లి ధర పెరుగు తోందని దిగుబడి కూడా



రావడంలేదని మార్కెట్ సైతం వచ్చే రైతులు చెబుతున్నారు. ఉల్లిపాయలను ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు చేసి సామాన్య ప్రజలకు రేషన్ కార్డు ద్వారా తక్కువ ధరకు కొద్దిరోజులు పాటు అందించినట్లయితే ఉపశమనం పొందే అవకాశాలు ఉన్నాయని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రత మొదటి ప్రాధాన్యం అంటున్న సర్పంచ్



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని పంచాయతీ లలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వర్షపు నీరు నిలువ ఉండడమే కాకుండా అపరిశుభ్రత ఉన్న ప్రదేశాలను శుభ్రం చేస్తూ కొంతమంది పంచాయితీ సర్పంచులు నడుంబిగించారు చిట్వేలి చెర్లోపల్లి పరిసరాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించిన విషయం తెలిసినదే ముఖ్యంగా మాలే మార్పురం సర్పంచ్ ఈశ్వరయ్య ఆ గ్రామంలో ఇటీవల తుఫాను వల్ల కరెంట్ స్తంభాలువిరిగిపోయి విద్యుత్తు లేక గత నాలుగు రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న మాలే మార్పు రంలో హెచ్ డబ్ల్యు మాలే మార్ పురం లాంటి గ్రామాలను ప్రజలు కష్టాలు చూసి అధికారులతో మాట్లాడి విద్యుత్తు వచ్చే విధంగా ప్రయత్నం చేయడం జరిగింది అలాగే పంచాయతీలో బ్లీచింగ్ చల్లించడం ప్రజల ఆరోగ్యం పైన వారికి ఉన్న శ్రద్ధను తెలియజేస్తుంది పంచాయితీల్లో నిధులు లేని మాట వాస్తవం అయినప్పటికీ ప్రజా ఆరోగ్యం విషయానికి వస్తే నిర్లక్ష్యం చేయకూడదని ఆయన తెలియజేశారు ఇంకా చాలా పంచాయతీలలో అధికారులు సర్పంచులు స్తబ్దతగా ఉన్నారు. అని విశ్వసినీయ సమాచారం ఏది ఏమైనాప్పటికీ పంచాయతీ విస్తరణ అధికారి ప్రత్యేకశ్రద్ధ తీసుకొని అన్నిగ్రామ పంచాయతీలలో బ్లీచింగ్ చల్లించడంతో పాటు స్ప్రే చేయించవలసిందిగా మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## వి.ఆర్.ఏ ల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



**అట్లూరు, మేజర్ న్యూస్:** ఏపి విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 24 వేల మంది వీఆర్ఏలు రెవెన్యూ శాఖలో రాత్రి పగలు తేడా లేకుండా వెట్టి చాకిరిచేస్తున్నారు ఈ విషయంగుర్తించిన ఆనాటి ప్రతిపక్ష నేత ఇప్పటి ముఖ్యమంత్రి 2017 సం, మార్చి 24వ తేదీన విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నాచౌక్ వద్ద వీఆర్ఏలు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విఆర్ఏలకు ఉన్నఅన్ని సమస్యలును పరిష్కరిస్తామని విఆర్ఏలకు హామీలు ఇవ్వడం జరిగింది విఆర్ఏ లకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పే స్కేల్ ఇస్తూ ,నామినీ లను రెగ్యులర్ చేయాలని,వేతనం పెంచాలని విద్యార్హతలను బట్టిపదోన్న తులు కల్పించాలని ఈనెల 14వ తేదీన జరిగే రాష్ట్ర మంత్రివర్గ. క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

### నీటి అవగాహన పెంపొందకనే

## రాయలసీమ నష్టపోయింది : రాయలసీమ మేధావులు

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** పాలకుల ద్రోహంతో పాటు నీటి అవగాహన పెంపొందకనే రాయలసీమ తీవ్రంగా నష్టపోయిందని రాయలసీమ మేధావులు పాణి శ్రీనివాసులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆదివారము స్థానిక స్త్రీ శక్తి భవన్లో రాయలసీమ విద్యావంతులు వేదిక ఆధ్వర్యంలో సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జదశరాంరెడ్డి రచించిన నీటి అవగాహనే రాయలసీమకు రక్ష అనే పుస్తక ఆవిష్కరణ అవగాహన సదస్సును నిర్వహించారు .ఈ పుస్తకావిష్కరణకు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరారెడ్డి ,సిపిఐ కార్యదర్శి రామయ్య, సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ ,కాంగ్రెస్ ఇంచార్జ్ నజీర్, జనసేన ఇన్చార్జి జిలాన్ ,డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి కథ రచయిత దాదా హయత్, వరలక్ష్మి జింక సుబ్రహ్మణ్యం లు ఆవిష్కరించారు. ఈ సదస్సులో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర నాయకులు సాగునీటి రంగ నిపుణులు శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ వాదులు రాయలసీమకు నీళు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ముఖ్యంగా కృష్ణ బేసిన్ లో రాయలసీమ లేదని పెన్నా బేసిన్ కింద ఉందని వితండ వాదనలు చేస్తూ రాయలసీమకు కృష్ణా జలాల్లో నీటి హక్కులను కాలరాస్తున్నారు. తెలంగాణ వాదనను జగన్ సర్కార్ తిప్పి కొట్టడంలో విఫలమైందన్నారు. విరసం మాజీ కార్యదర్శి పాణి మాట్లాడుతూ 60 ఏళ్లుగా రాయలసీమకు నీళ్ల లేవని పాలక పార్టీలన్నీ రాయలసీమను దగా చేసాయన్నారు. నాటి రాయలసీమ ఉద్యమం కూడా మిగులు జలాల హక్కుల కోసం మాత్రమే కొట్లాడిందన్నారు. మాజీ ఎమ్మెల్యే వరదరా రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నీటి అవగాహన లేక చాలా నష్టపోయిందన్నారు. దశరథరామిరెడ్డి పుస్తకం వెలువరించడం రాయలసీమ సమాజానికి అవసరమన్నారు. సిపిఐ రామయ్య మాట్లాడుతూ రాయలసీమకు జరిగిన అన్యాయం మీద విడివిడి పోరాటాలతో లాభం లేదన్నారు.అందరూ ఒక తాటి మీదికి వచ్చి పోరాడితేనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతులు వేదిక కో కన్వీనర్ మహమూద్ ,విరసం మాజీ కార్యదర్శి వరలక్ష్మి, చైతన్య మహిళా సంఘం కన్వీనర్ పద్మ ,రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవి ,సృజనా సామాజిక వేదిక కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి ,నాస్తిక సమాజం కన్వీనర్ పల్లవోలు రమణ పలువురు రచయితలు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి

**- అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ వెల్లడి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తున్నట్లు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మంగళ గౌరీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు ఎస్బీఐ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.వచ్చే నెలలో సీనియర్ సిటిజన్ల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.దీనిపై సీనియర్ సిటిజన్లు వర్షం వ్యక్తం చేసి ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రొఫెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే జనవరి మాసంలో రెండో శనివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహిస్తామన్నారు. శకుంతలమ్మ, జగన్మోహన్, బ్యాంకు రమణలు సీనియర్ సిటిజన్లకు మెరుగైన సేవలందిస్తామన్నారు.డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు, రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తిలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆర్గనైజర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ కొత్త సంవత్సరం నుండి తమ సేవలు అందిస్తామన్నారు.సీనియర్ సిటిజన్ శంకర్ రెడ్డి తన కుమారుడిపై ఫిర్యాదు చేశాడు.కార్యదర్శి కరుణాకర్ గత మాసపు మినిట్స్ పుస్తకాన్ని చదివి వినిపించారు.ట్రెజరర్ ఉస్మాన్ సాహెబ్ జమ,ఖర్చుల వివరములు తెలియజేయగా సభ ఆమోదించింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు కృష్ణకుమార్,నాగరాజ,ధనలక్ష్మి, శకుంతలమ్మ, రామచంద్రయ్య, ప్రొఫెసర్ చంద్రశేఖర్ మరియు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

## కమనీయం... భద్రావతి భావన్నారాయణ కళ్యాణం

### - ఘనంగా అమ్మవారి గ్రామోత్సవం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** పద్మశాలీయుల కుల దైవం భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారికి ప్రతి సంవత్సరం కార్తీక మాస చివరి వారంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని శ్రీరామ నగర్, రామేశ్వరం లోని ఆలయాలలో మూడవ రోజు స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయ పూజ కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఎదురు కోళ్ళ ఉత్సవం నిర్వహించి, మధ్యాహ్నం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల హర్షధ్వనాలు, వేదమంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా భద్రావతి దేవి, భావన్నారాయణ స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు స్వామి, అమ్మవారి తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. రామేశ్వరంలోని భద్రావతి దేవి సమేత భావన్నారాయణ





స్వామి వారి ఆలయం వద్ద నిర్వహించిన కళ్యాణోత్సవ వేడుకలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మాజీఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. దేవస్థానాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం భద్రావతి సమేత భావన్నారాయణస్వామివారి కళ్యాణాన్ని తిలకించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మేరువ పెంచలయ్య, మేరువ మూర్తి, గంజి సదానంద, మేరువ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కన్నుల పండువగా స్వామి, అమ్మవారి గ్రామోత్సవం..**

కాగా కళ్యాణోత్సవం అనంతరం సాయంత్రం రామేశ్వరం, శ్రీరామ నగర్ ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు పురవీధుల గుండా బాణసంచా పేలుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండువగా స్వామి, అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు.

## నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉన్న అంగన్వాడి భవనం

**కలసపాడు, మేజర్ న్యూస్:** మండలం లోని పలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు అద్దె ఇండ్లకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి సెంటర్ల నిర్వహణ విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న కారణంగా చంటి బిడ్డలకు బాలింతలు గర్భిణీ స్త్రీలకు సంబంధించి అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికహారం అందిస్తూ, సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ పట్ల సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని పలు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామ దళితవాడలో గత నాలుగు సంవత్సరాలుగా అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయడంలో ఇటు అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు ప్రజలుతమ చంటి బిడ్డలకు పౌష్టికాహార సౌకర్యం పిల్లల ఆలనా పాలన చూడటానికి సరైన సౌకర్యంలేక గతనాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోక పోవడం శోచనీయమనిఆవేదనవ్యక్తం చేసారు.సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పుల్లారెడ్డి పల్లెలో ఉన్న అంగన్వాడి భవనాన్ని వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు పలుదపాలు అధికారుల దృష్టికి తెచ్చిన రాజకీయ నాయకుల సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్లున్నారని, మా చంటి పిల్లలు భవిష్యత్తు పట్ల అధికారుల ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, పై ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి ఆ భవనం వాడుక లోనికి వస్తుందో లేదో వెంటనే చర్యలు తీసుకోని చంటి బిడ్డలకు వారి కుటుంబ సభ్యులకు సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# ఘనంగా ఆరవ వార్షికోత్సవ రెడ్డి సేవా సంఘం బద్వేల్ కార్తిక వనభోజనాల కార్యక్రమం



## మన ఐక్యత అందరికోసం. రెడ్డి సేవా సంఘం మిగతా సంఘాలకుఆదర్శప్రాయంగా నిలవాలి – ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి – డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

**బద్వేలు మేజర్‌న్యూస్:** ఆదివారం నాడు వైఎస్ఆర్ జిల్లాలోని బద్వేల్ పట్టణంలో రెడ్డి సేవా సంఘం బద్వేలు అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి వారి ఆధ్వర్యంలో కార్తీకవనభోజనాలకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొండ్రెడ్డి విజయమ్మ అదేవిధంగా పంచాయత్ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి మరియు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అదేవిధంగా ఓసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కందనూరు వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవ సంఘం రానున్న కాలంలో మిగతా సంఘాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలకు నాంది పలుకుతూ మానవసేవే మాధవ సేవగా భావిస్తూ ప్రతి ఒక్కరు సేవాభావంతోటి మానవతా దృక్పథం తోటి పనిచేయాలన్నారు అదేవిధంగా రెడ్డి కమ్యూనిటీ మధ్య ఆహ్లాదకరమైన మరియు ఆరోగ్యకరమైన పోటీ తత్వం ఉండాలతప్ప వ్యక్తిగత పోటీ తత్వం ఉండరాదు అన్నారు. అదేవిధంగా వరుసగా ఆరో ఏడాది కార్తీక వనభోజనం నిర్వహించడం గొప్ప విషయం అని ఇలాంటి ఐక్యత మున్ముందు ఉండాలని కమిటీ సభ్యులను రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు .అదేవిధంగా ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వేదిక ద్వారా తెలుగు రాష్ట్రాలలో ఎంతో మంది రెడ్డి కులస్తులు పాలకులుగా మంచి పేరు ప్రతిష్టలు పొందారన్నారు రెడ్డి అనేది ఒక కులం కాదని 10 మందికి సహాయం చేసే ఒక పెద్ద గుణమని అటువంటి వ్యక్తిత్వాన్ని పేరు ప్రతిష్టలను కొనసాగిస్తూ రానున్న కాలంలో మిగతా కులస్తులను కలుపుకొని పోతూ మరిన్ని సేవా కార్యక్రమాలకు నాంది పలికి ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు అదేవిధంగా రెడ్డి సేవా సంఘం కార్యక్రమాలు రానున్న కాలంలో శుభప్రదం పలప్రదం జయప్రదం కావాలన్నారు.అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.శ్రీదేవి మాట్లాడుతూ రెడ్డి కులం అనేది ఒక బ్రాండ్ అని ఆ బ్రాండ్ కు నిర్వచనం వచ్చే విధంగా రెడ్డి యొక్క వ్యక్తిత్వాన్ని గుణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. మరింత మంది రెడ్డి సోదరులు ఈ సేవా సంఘం పాలుపంచుకొని ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఓసి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కందనూరు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తుల లో ఎంతో మంది నిరుపేద కుటుంబంలో జీవిస్తున్నారని ఆయా కుటుంబాలలో పేద విద్యార్థులను ఆదుకొని వారి చదువులకు తోడ్పాటు నివ్వాలని అందులో రెడ్డి సేవా సంఘంసహకారంఅందించాలని ఆయన పిలుపునిచ్చారు. “జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి” డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన వ్యక్తిగతప్పుదు గిట్టిన వ్యక్తి పుట్టక తప్పదు అనే రీతిలో ప్రతి వ్యక్తి సమాజంలో తన వంతు సహకారం అందించాలని ఇలాంటి రెడ్డి సేవా సంఘం వేదిక ద్వారా బద్వేల్ పట్టణంలోని కాకుండా రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలకు అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. రెడ్డి సేవాసంఘం అధ్యక్షులు గంగసాని సాంబ శివారెడ్డి మాట్లాడుతూ గడచిన ఆరు సంవత్సరాలుగా మతాలకు ప్రాంతాలకు వర్గాలకు అతీతంగారెడ్డి సేవాసంఘంతరఫునఎన్నోసేవా కార్యక్రమాలునిర్వహించి బద్వేల్ పట్టణ ప్రజల ఆదరాభిమానాలు పొందామని ఈ 6వ వార్షికోత్సవ కార్తీక వనభోజనాల కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు తరలివచ్చి స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేస్తూ రానున్న కాలంలో ప్రతి ఒక్కరు సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలోకళాకారులద్వారాప్రేక్షకులను అలరింప జేశారు. ఈకార్యక్రమంలో రెడ్డి సోదర సోదరీమణులు రెడ్డిసేవాసంఘంకమిటీసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రైతులకు అవగాహన సదస్సు

## బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మార్చనూరు సుబ్బారాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మైదుకూరు 10 వ తేదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమం కడప జిల్లా మైదుకూరు మండలము శివ పురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్య క్రమము లో కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి అందరికీ చెప్పడం,, నానో ఎరువులు పురుగు మందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానం గురించి చెప్పడము జరిగినది. వాటిపై అవగాహన సదస్సులు నిర్వహించడం అది ఏ విధంగా డ్రోన్ ఆపరేటింగ్ పని విధానం ప్రజలకు అవగాహన కల్పించడంజరిగింది.ఈకార్యక్రమంలో మైదుకూరు అసెంబ్లీబిజెపికన్వీనర్ మాచనూరు సుబ్బ రాయుడు,మైదుకూరు రూరల్ మండలం అధ్యక్షులు ఆ రమణయ్య మైదుకూరు అర్బన్ మండల అధ్యక్షులు రామకృష్ణ కాజీపేట మండల అధ్యక్షులు అజయ్ , కిశోర్, ఓబులేసు బిజెపి అభిమానులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించాలి

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగపరుచుకుంటూ ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాకారం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. పులివెందుల లోని అంకాలమ్మ పేట సచివాలయం పరిధి లో ఉన్న బాలికల వసతి గృహాన్ని మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, అక్కడ ఉన్న బాలికలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలు గురించి తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు హాస్టల్ లో ఇన్వర్టర్ లేదని తెల్పడం తో వెంటనే స్పందించి ఇన్వర్టర్ పెట్టించే ఏర్పాటు చేస్తానని, గౌరవ ముఖ్యమంత్రి జగన్ మరియు ఎంపి అవినాష్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా ఇప్పటి నుంచే ప్రణలికా బద్దంగా చదువుకోవాలని అందుకు అవసరమైన యూపిఎస్సి, నీట్ పుస్తకాలు వసతి గృహానికి అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమం లో కౌన్సిలర్ కొండల రావు,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బాల నారాయణ,సూపరిడెంట్ ఆనందరావు,శ్రీధర్, ప్రశాంతిపాల్గొన్నారు.



# రెండు కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పెద్ద కొమెర్ల గ్రామంలో రెండు కోట్లతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఆదివారం దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసిన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజి హెల్త్ క్లినిక్ అంగన్వాడి సెంటర్ మినరల్ వాటర్ ప్లాంట్ సిసి రోడ్లు గ్రావెల్ రోడ్లు నాడు నేడు కింద స్కూలు అభివృద్ధి చేసిన పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని నిర్మాణాలకు పూర్తిచేసిన గ్రామ సచివాలయం ప్రతి ఒక్కరికి ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు అలాగే రైతు భరోసా కేంద్రం విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రజలకు బయటకు పోకుండా ఇక్కడే క్లినిక్ లో చూపించుకోవచ్చని తెలిపారు అలాగే నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రం ను ప్రారంభోత్సవం చేశారు అలాగే ప్రజలకు నీటి సమస్యతో ఇబ్బంది లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్లు ఏర్పాటు చేసి అలాగే గ్రావెల్ రోడ్లు నాడు నీటి కింద స్కూలు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు గ్రామంలోని పిల్లలకు స్కూలు అభివృద్ధి చేయడంతో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటసుబ్బమ్మ చిన్నయ్య రెడ్డి గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# దేశప్రజల కష్టాన్ని దోచుకున్న కాంగ్రెస్

## – బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** 60 ఏళ్ల పాలనలో అవినీతి, దోపిడీతో దేశ ప్రజల కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ దోచుకుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూతో సంబంధం ఉన్న వ్యాపార వర్గాల ఇళ్లపై ఝూర?ండ్, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో డిసెంబర్ 6వ తేదీన ఆదాయపన్ను శాఖ చేసిన దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ.250 కోట్లు పైగా స్వాధీనం చేసుకున్నారన్నారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు లెక్కింపు కొనసాగుతోందన్నారు. అంతేకాకుండా దాదాపు రూ.250 కోట్లకు పైగా నగదు ఇంకా ఉండొచ్చని, మొత్తం రూ.500 కోట్ల పైగా నగదు ఉండచ్చని అధికారులు అంచనా వేస్తున్నార న్నారు. ఒక కాంగ్రెస్ ఎంపీ దగ్గర ఇంత అవినీతి డబ్బు ఉందంటే దేశంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎంతోమంది అవినీతి అక్రమాలకు పాల్పడి ఎన్ని ఆస్తులు ఉన్నాయో అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి అడ్డాగా మారి ఇంత పెద్ద ఎత్తున అవినీతి చేసిందని, కాంగ్రెస్ పార్టీ దేశంలో కేవలం ఒక మూడు రాష్ట్రాలకే అధికారం పరిమితమైంద న్నారు. ప్రధాని మోడీ అభివృద్ధిలో మన దేశాన్ని ప్రపంచపటంలో ప్రథమ స్థానంగా నిలిచే విధంగా 24/7 కష్టపడుతుంటే, దేశ ప్రతిష్టలను అగౌరపరిచే విధంగా ఆ పార్టీ వ్యవహార శైలి ఉందని మండిపడ్డారు. బురదలో నుండి వికసించిన కమలం దేశమంతా వికసిస్తే, తెలంగాణాలోని ప్రజలు బురదలో చెయ్యి పెట్టారని విమర్శించారు. ఆ బురదను కడుక్కోవాలంటే 5 ఏళ్లు పడుతుందన్నారు. తెలంగాణలో బిజెపి 14 శాతం ఓట్లు పెరిగాయని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. రాష్ట్రనాయకులు రామచంద్రా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుస్మా, మండలశాఖ అధ్యక్షుడు సునీల్ కుమార్, ప్రసాద్ రెడ్డి, మహేష్, చరణ్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



కడప నగరంలోనీ 37వ డివిజన్‌లో కడప నియోజకవర్గ ఇంఛార్జి ఆర్ మాధవి రెడ్డి ఆధ్వర్యంలో 50 ముస్లిం కుటుంబాలు టిడిపిలో చేరారు.కండువా కప్పి పార్టీ లోకి అహవనించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి కడప నియోజకవర్గ ఇంఛార్జి ఆర్ మాధవి రెడ్డి చేరిన వారి ముఖ్యమైన పేర్లు ఉస్మాన్, జావేద్,మువరక్, జాకీర్,రగిం, సల్మాన్ ,మొహమ్మద్ అలీ రియాజ్ పాల్గొన్నారు

# బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో మిట్స్ విద్యార్థి ప్రతిభ

– రజత పతకం కైవసం చేసుకున్న ఎం.సాయినాథ్ నాయక్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సాయినాథ్ నాయక్ ఆంధ్రా జోనల్ పురుషుల బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించి ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో గౌతమి వ్యాయమ కళాశాలలో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో 80కేజీల బరువును ఎత్తి ఈ విద్యార్థి ప్రతిభ కనపరిచినట్లు ఆయన అన్నారు.10వ ప్రపంచ స్ట్రెంగ్త్ లిఫ్టింగ్ ఇంక్లైన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్–2023లో పాల్గొనేందుకు కూడా ఈ విద్యార్థి ఎంపికయ్యాడని,ఈ నెల 18 నుంచి 21న లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో హైదరాబాదులో జరిగే పోటీలలో పాల్గొంటాడని ఆయన అన్నారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు



**పీలేరు రూరల్ మేజర్ న్యూస్ :** కార్తీకమాసం శివ కేశవులకు ప్రీతికరమైన మోసం ఈ మాసంలో అన్నదానం దీపదానం నదులలో చల్లిటి స్నానం ప్రాముఖ్యత సంతరించుకుంది కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద దామోదరుడి పూజ దీపారాధన పూజలు చేసి అన్నదానం నిర్వహిస్తుంటారు పీలేరులో శివారు ప్రాంతమైన దొడ్డిపల్లి గ్రామపంచాయతీ శివరాంపురం శ్రీ మల్లికార్జున సమేత శ్రీ భ్రమరాంబ దేవి ఆలయంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఆదివారం నిర్వహించి శ్రీశ్రీశ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవి కళ్యాణ మహోత్సవం గార్గేయ నది లో దీపారాధన ఉసిరిక చెట్టుకు ప్రత్యేక పూజలు అనంతరం బ్రాహ్మణకుటుంబసభ్యులందరూ కలిసి భోజన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా బలిజ బంధువుల వనభోజన కార్యక్రమం

**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు నియోజకవర్గంలోని దువ్వూరు మండలం బలజసంఘీయుల వనభోజన కార్యక్రమం మండలం పాత దువ్వూరు కోదండరామాలయంలో దువ్వూరు బలిజసంఘం ఆధ్వర్యంలో వేడుకగా బలిజలఆత్మీయసమ్మేళనవనబోజనకార్యక్రమంనిర్వహించారు. పీవిఎస్ మూర్తి,ఆమంచిరాజేంద్ర,గురుమోహన్,మాచనూరు చంద్ర,మాచ నూరు సుబ్బరాయుడు, నారాయణ స్వామి, సమతం రాము,కోటా శ్రీదేవి. చెంగారి శివప్రసాద్, రామసుబ్బయ్య, కడప రమణయ్య,ముగ్గురాల్ల అమరప్ప, తదితరులుపాల్గొన్నారువీరికిపాశంలక్ష్మీ నరసయ్య, పాశం మోహన్, పాపినేని రాంమోహన్,కోనేటిహరీష్,అర్థాకులభరత్‌శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరంఅందరుకలిసి బోజన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కోడూరు మల్లికార్జున ఏకగ్రీవ ఎన్నిక

**కడప మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)69వ జాతీయ మహాసభలు ఢిల్లీరాష్ట్రంలోనిఇంద్రప్రస్తా నగరంలో ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు వేలాది మంది కార్యకర్తలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఇక్కడ జరిగినటువంటి 42వ రాష్ట్ర మహాసభలలో ఉమ్మడి కడప జిల్లా పెనగలూరు మండలానికి చెందిన కోడూరు మల్లికార్జున ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది.వారు 2013 నుంచి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ




కార్యకర్త జీవితాన్ని ప్రారంభించి గతంలో పెనగలూరు మండల కన్వీనర్‌గా, రాజంపేట ఉపాధ్యక్షులుగా,నగర కార్యదర్శిగా, రైల్వే కోడూరు భాగ్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా యస్ ఫ్ డి కన్వీనర్‌గా, జిల్లా హాస్టల్ కన్వీనర్‌గా, జిల్లా కో కన్వీనర్ గా, విభాగ్ కన్వీనర్‌గా రాష్ట్ర కార్యాసమితి సభ్యులుగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది.వారు ప్రస్తుతం కడప నగరంలోని బసవ రామ తారకం మెమోరియల్ లా కాలేజ్ లో యల్ యల్ బి చదువుతు విద్యార్థుల కోసం పెండింగ్‌లో ఉన్న ఫిజు రియంబర్స్మెంట్ విడుదల కొరకు కడప నగరంలో అనేక ఉద్యమాలు చేస్తూ నిరుద్యోగుల కోసం కొలువు దీక్ష పేరుతా దీక్ష చేయడం జరిగింది.విద్యరంగం,హాస్టల్ సమస్యల కొరకు అనేక ఉద్యమాలు చేయడం జరిగింది.నిరంతరం విద్యార్థులతో మమేకమవుతు విద్యరంగ సమస్యలను, విద్యావ్యవస్థ మార్పు కోసంఉమ్మడిజిల్లాలో అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యత ఇచ్చిన రాష్ట్రశాఖ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరుమల్లికార్జునకు బాధ్యత రావడంతో జిల్లాలోని కార్యకర్తలు జిల్లా కన్వీనర్అభిలాష్,రాష్ట్రకార్యవర్గ సభ్యులుమాణిక్యంరాజు, నగర సహాయకార్యదర్శిచరణ్,పవన్, అశోక్, పెంచలయ్య,శంకర్, హరి, జిల్లాలోని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నూర్ భాషా రాష్ట్ర డైరెక్టర్ నొస్సం పెద్ద దస్తగిరి కుమారుని వివాహ వేడుకలు

– పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి – ఎమ్మెల్యే రఘురామిరెడ్డి – ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ కుమారుని వేడుకల్లో పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యేలు హాజరై ఆశీర్వదించారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని యంజి ఆటో నగర్ లోని యఫ్. జి ఫంక్షన్ హాల్ నందు దువ్వూరు మండలం,చిన్నసింగనపల్లె పంచాయతీ,యల్లాలకొట్టాలు గ్రామ వాస్తవ్యులయిన నొస్సం పెద్ద దస్తగిరి (మాజీ సర్పంచ్), ఆంధ్రప్రదేశ్ నూర్ బాష కార్పొరేషన్ డైరెక్టర్ కుమారుడు దస్తగిరి, కోడలు సుస్మాబీ లనిఖా మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , మైదుకూరు ఎమ్మెల్యేశెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీఆర్.రమేష్‌యాదవ్ వధూవరులను ఆశీర్వదించారు. ఇంకా పలువురు రాజకీయ నాయకులు ఈ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను



ఆశీర్వదించిన వారిలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మునిసిపల్ ఐదవ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి , దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి,సంఘన హరినాథ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గోపిరెడ్డి బాబు, బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు ముత్యాల రామ గోవింద్ రెడ్డి, బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ రెడ్డి, దువ్వూరు మండల వైకాపా కన్వీనర్ చిరాకి మహబూబ్ బాషా, కోగటం వీరారెడ్డి, మంచాల రాజగోపాల్ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి దువ్వూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా తెలుగు వెలుగు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం

– తెలుగు వెలుగు సాహితీ ఏపీ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక, సంగీత, సాహిత్య,నృత్య సమ్మేళనం–2023లో భాగంగా ఆదివారం విజయవాడలోని రాఘవయ్య పార్క్ వద్ద గల బాలోత్సవ్ భవన్ నందు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక ఏపీ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ చేతుల మీదుగా జాతీయ స్థాయిలో సాంస్కృతిక, సంగీత, సాహిత్య,నృత్య విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 200 మంది ప్రముఖులకు పురస్కారాలు, జ్ఞాపికలు అందజేసి సత్కరించడం జరిగిందన్నారు.ఎందరో మహానుభావులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని వారందరికీ వందనాలు తెలియజేశామన్నారు.ఇందులో భాగంగా జాతీయ,రాష్ట్రస్థాయిలో వివిధ హోదాల్లో తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను దేశవ్యాప్తం చేసి,తెలుగు వెలుగు జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి అభినందనలు తెలుపుతూ ప్రశంసా పత్రం,జ్ఞాపికలతో జాతీయ సామాజిక సేవా రత్న బిరుదును ప్రదానం చేయడం ఈ కార్యక్రమానికే వన్నె తీసుకొచ్చింది. విశ్రాంత కలెక్టరు మానేపల్లి సుబ్రమణ్యం,పూర్వపు నాసా శాస్త్రవేత్తలు చందు సాంబశివరావులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈరోజు తన జీవితంలో మరిచిపోలేని రోజని,ఎంతోమంది ప్రముఖులకు పురస్కారాలతో పాటు,తనకు బిరుదును ప్రదానం చేయడం గొప్ప అనుభూతినిచ్చిందనిడాక్టర్అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. ఇదేస్ఫూర్తితోభవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

# జనసేన పార్టీలో భారీగా చేరికలు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.యస్.ఉప్పరపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల నుంచి పెద్దలు, యువకులు,మహిళలు సుమారు 150 మంది చేరినట్లు,ఆపార్టీ రాజంపేట నేత యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు.ఆయన మాట్లాడుతూ..ఆపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నచ్చి యువకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయ దుందుభి మోగించనున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోకట్టా మల్లికార్జున ,వంశీ,రవి,కదిరి ప్రతాప్, కొత్తపల్లి ఖాదర్ వల్లి, బంద్ గారి బాద్షా, గంప రమణ, పోతిరెడ్డి రుద్ర ప్రతాప్, మల్లికార్జున ,బంగారుపల్లె సుబ్రహ్మణ్యం, హరి, బచ్చల నాగేంద్ర, కదిరి గోపయ్యా, హరి రెడ్డి ,రేవూరి మూర్తి ,ఏరి పెద్ద సుబ్బయ్య, బొమ్మ తట్టి హరి ,మల్లి, రుద్ర ,నంద్యాల ప్రతాప్, నంద్యాల అజయ్, నరసింహ, ఆకాష్, తిరు వెంకటేష్, నంద్యాల సుబ్బయ్య ,తమ్మిశెట్టి రెడ్డయ్య, వల్లపు వెంకటేష్ ,వల్లెపు సురేష్ ,గజ్జల హరినాద్ రెడ్డి ,వల్లప్ప నగేష్ ,శివయ్య, తప్పిట మహేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి ,గజ్జల నరసింహారెడ్డి, తప్పేట నాగ సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి ,రమణారెడ్డి ,సూర్య ప్రతాప్, పుత్తా ఎల్లయ్య,పుత్తారాజురాజంపేట జనసేన నాయకులు మాజీజడ్పిటిసి యల్లటూరు శివరామరాజు ,ఆకుల చలపతి,పివిఆర్‌కుమార్,పత్తినారాయణ, రామకృష్ణ రాజు,రాజాఆచారి,చిట్టే భాస్కర్ ,మౌల, సుండుపల్లి నాయకులు చింతల రామకృష్ణ పాల్గొన్నారు

# భక్త కనకదాస జయంతి వేడుకలను జయప్రదం చేయండి

– ఏపీ కురుబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్:** కురుబ,కురుమ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ భక్త శ్రేష్ఠ కనకదాస 536 జయంతి వేడుకలను ఈనెల 26వ తేదీన అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, బైపాస్ రోడ్డులోని సాయిబాబా గుడి ఎదురుగా గల రామతులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు అత్యంత ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్నట్లుఏపీకురుబ సంఘం అధ్యక్షులు,షెపర్డ్స్ ఇండియా ఇంటర్నే షనల్ రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణ భారతదేశ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం కురవంకలోని రాష్ట్ర కురువ సంఘం కార్యాలయం నందు కనకదాస జయంతి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన భక్త కనకదాస జయంతి వేడుకలతోపాటు ఏపీ కురుబ,కురుమ సంఘం 8వ వార్షికోత్సవ వేడుకలు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించడం జరుగు తుందన్నారు.ఈ వేడుకలకు దేశంలోని 15 రాష్ట్రాల నుండి కురబ సంఘం ప్రతినిధులు హాజరవు తారన్నారు. అంతే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి మాజీ మంత్రులు,ప్రస్తుత మంత్రులు విచ్చేస్తున్నార న్నారు.గత ఏడాది కురబలకోట మండలం,చేనేత నగర్ వద్ద గల కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ ఏడాది మరింత బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇకపోతే కురబలు ఐకమత్యంగా ముందుకుసాగినప్పుడేమన లక్ష్యాలను చేరుకుంటా మన్నారు. కురబ కులం పేరుతో అనేక సంఘాలు ఏర్పాటు అయ్యా యని అయితే 13/2017 ఏపీ కురువ సంఘం మాత్రమే గుర్తింపు పొందింద న్నారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం కురబలకు రాజకీయ ప్రాధా న్యతను కల్పించిందన్నారు. ఇందులో ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులుగా కురబలు బాధ్యతలునిర్వహిస్తుం డడం గర్వకారణమన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డిమిథున్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు.వచ్చే ఎన్నికల్లో కురబలకు మరిన్ని ఎంపీ,ఎమ్మెల్యే టికెట్లుకేటాయించే విధంగా ఒత్తిడి తీసుకొ స్తామ న్నారు.కావున కనకదాస జయంతి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి కురువ కుల భాంధవులు తరలి రావాలని రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురువ సంఘంనాయకులుదండువారిపల్లి ఓబన్న, ఈడిగ పల్లిరవి,తంబళ్లపల్లినియోజకవర్గంగుడే శ్రీని వాసులు,గుడిరామాంజులు,జబ్బల చంద్ర శేఖర్, జబ్బల రవి,దండువారిపల్లిచిన్నప్పపాల్గొన్నారు.

# పల్లె పల్లెకు నాలుగవ రోజు పాదయాత్ర...



**కాశినాయన మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గము పల్లె పల్లెకు పాదయాత్ర 4వరోజుచేపట్టినటిడిపినియోజకవర్గసమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి.. ఉప్పలూరు క్యాంపు స్థలం నుండి నరసాపురం,మిద్దెల,గంగనపల్లె, గొంటు వారిపల్లె,బాలయపల్లె, వరికుంట్ల, నాయునిపల్లె వరకు పాదయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వారన్నారు..అదేవిధంగా పాదయాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పడుకున్నారని వైసీపీ పాలనలో విసుకు చెందిన ప్రజలంతా వారి సమస్యలను ధైర్యంగా తెలియజేస్తున్నారని బద్వేల్ నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర పోతుందని వారు పేర్కొన్నారు.. తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాజారెడ్డి ,మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య, నరసాపురం సర్పంచ్ ఖాజావలి, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..

# రెడ్డిసేవాసంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్లాంకెట్స్ (దుప్పట్లు)వితరణ

వికలాంగుల హక్కులు కూడా మానవ హక్కులే – పౌరసరఫరాల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో, రెడ్డికమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హాలుగంగాధర్ రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుదీకర్ రెడ్డి, ఓతూరు రసూల్ తదితరులతో కలిసి, దివ్యాంగుల స్ఫూర్తిప్రదాతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం రెడ్డిక మ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు సమకూర్చిన బ్లాంకెట్స్ (దుప్పట్ల)ను 30మంది దివ్యాంగులకు వితరణగా అందించారు. అనంతరం ఆర్సీడీఎస్ సభ్యులు హాలు గంగాధర్ రెడ్డి, చింతకుంట సుదీకర్ రెడ్డి, రసూల్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి తదితరులనుదుశ్శాలువాలతో ఘనంగాసత్కరించారు. ఈకార్యక్ర మంలో ఆర్‌సిడిఎస్‌వ్యవస్థాపకరాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి, వికలాం గుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఆర్ సి డి ఎస్ కార్యవర్గ సభ్యులు చప్పిడి కృష్ణారెడ్డి , రెడ్డియూత్ నాయకులు ప్రదీప్ రెడ్డి, శివమోహన్ రెడ్డి, మహేంద్రరెడ్డి, హరీష్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ సభ్యులు వెంకట సుబ్బయ్య, గంగయ్య, మహేశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# 95-96 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిలమకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అయి, వారు చదువుకుంటున్న సమయంలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు, ఇప్పటి ఆ పాఠశాలలోనిఉపాధ్యాయులు అందరికీ శాలువాలు, పూలమాలతో సత్కరించి చిన్నపాటి గురుపూజోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుమాట్లాడుతూమీరునేర్పిన విద్యాబుద్ధులతో ఈరోజు మేము స్థిరపడి, కుటుంబపోషణకుదోహదపడ్డాయని,విద్యాబుద్ధులేకాకుండా జీవిత పరమార్థాన్నినేర్పినందుకు గురువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుశ్రీనివాస్‌రెడ్డిసంజీవరెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖరరావు, లతోపాటు పూర్వపు విద్యార్థులు శ్రీనివాసులు, వీర భాస్కర్, బహదూర్, నాగరాజులతో పాటు పూర్వపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యాదవ యూత్ ఆధ్వర్యంలో కార్తిక వనభోజన కార్యక్రమం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల మండల యాదవ యూత్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పులివెందుల మండలంలోని యాదవ యూత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుండాలయ్య కోన వద్ద కార్తీకా వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యాదవులు పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఇక్కడ ఏర్పాటుచేసి వనభోజన కార్యక్రమంలో భవిష్యత్తులో యాదవుల కార్యచరణ యాదవ సంఘం అభివృద్ధి వనరులు తదితర అంశాల పైన మరియు యాదవుల పిల్లలకు సంబంధించిన విద్యావనరులు ఉద్యోగ తదితర విషయాలపై చర్చించడం జరిగింది రాజకీయాలకు అతీతంగా యాదవ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని భవిష్యత్తులో యాదవ సంఘం అభివృద్ధి కొరకు నిధులు తదితర వాటికైనా కూడా చర్చించడం జరిగిందిఉన్నత స్థాయిలో ఉన్న యాదవులు ఏదైనా అవసరం పడినప్పుడు అందరికీ దగ్గరకి తీసుకొని వారి సమస్యల పరిష్కరించేందుకు గాను చిత్తశుద్ధితో ఉండాలని చర్చించడం జరిగింది ఎవరికి శక్తి మేర వారు సంఘ అభివృద్ధికి తోడ్పాలని తీర్మానించడం జరిగింది ప్రతినెల ఏదో ఒక తారీఖున ఇలా యాదవులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని యోగక్షేమాలను తెలుసుకోవాలన్నారు ఉన్నతస్థాయిలో ఉన్నవారు తమకు తోచిన విధంగా ఉద్యోగ విద్య తదితర అవకాశాలు కల్పించేందుకు తోడ్పాటు చేయాలని తీర్మానించారు అదేవిధంగా గుండాలయ్య కోన లోని శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వనభోజన కార్యక్రమంలోపాల్గొనడంజరిగింది ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో పెద్ద ఎత్తున యాదవ పెద్దలు యాదవ యూత్ పాల్గొన్నారు

# శ్రీరామ రామాంజనేయులు ఔదార్యం

– నిరుపేద మహిళ ఇంటికి రేకులు ఏర్పాటు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గం నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఔదార్యాన్ని చాటుకున్నారు.మండలంలోని కొత్తవారిపల్లి పంచాయతీ,గుండవారిపల్లెలో జనసేన పార్టీ ఇంటింటా ప్రచారంలోభాగంగాభర్తచనిపోయిన,ఇద్దరుచిన్న బిడ్డల తల్లి గౌతమి తను ఉండటానికి ఇళ్లు లేదని,ఉన్న ఇల్లు కూడా సిమెంట్ రేకులు నెర్రెలు చీలి,వర్షం వస్తే పక్కింఢ్లకు వెళ్లి తల దాచుకోవాల్సిన దుస్థితి ఏర్పాడిందని కన్నీటి పర్యంతమయ్యారు.దీనిపై చలించిన శ్రీరామ రామాంజనేయులు ఏ మాత్రం ఆలస్యం లేకుండా ఆ సిమెంట్ రేకులు తొలగించి,కొత్త రేకులు వేయించితన దాతృత్వాన్ని చాటుకున్నారు.శ్రీరామ రామాంజనేయుల గౌతమీకి చేసిన సహాయానికి ఊరు ఊరంతా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ నిరుపేదలు,భర్త లేని ఒంటరి మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలని,వెంటనే ఈమెకు ఇళ్లు మంజూరు చేయాలని,పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.జనసేన – టిడిపి కూటమి అధికారంలోకి రాగానే అందరి కష్టాలు తీరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల కార్యదర్శి దారం అనిత,జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



# 40వ వార్డులో పర్యటించిన వైస్ చైర్మన్ బంగారు రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు ప్రజలకు ఇచ్చిన మాటలో భాగంగా ఎక్కడైనా గాని రోడ్డు సమస్య ఉన్న, మా దృష్టికి తీసుకువచ్చిన నెల రోజుల వ్యవధిలోనే ఆ రోడ్డు మరమ్మతులు గాని, పునర్ నిర్మించడం గాని చేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలియజేసిన నేపథ్యంలో ఆదివారం 40 వార్డులోని బుర్రసాధు మఠం వెనకాలగలరోడ్డు బాగాలేదని, ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు మరియు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ భర్త నాగేంద్రతో కలిసి వైస్ చైర్మన్ బంగారు రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన వార్డులో పర్యటించి నెల రోజులలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం..



**బద్వేలు మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ప్రతిఏటనిర్వహిస్తారు. ఐదేళ్ళకోసారి అమె రికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించి నవారికి ఇచ్చే పురస్కారం అలేగా అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్నవారిని ఈరోజున సత్కరిస్తారు. ఈసందర్భంగా ఆదివారం బద్వేల్ పట్టణం లోని సిద్దవటం రోడ్డు నందు గల ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ కేంద్రం ఆఫీస్ నందు ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ప్రెసిడెంట్ జి.శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథులుగా కడప జిల్లా మరియు అన్నమయ్య జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హెచ్ వెంకటసుబ్బయ్య హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలను వేశారు. ఈయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఈ కార్యాలయం నందు ఈరోజు ఇక్కడ అన్ని సంఘాలతో కలిపి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని చెప్పాడు అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా మానవ హక్కుల గురించి వాటి యొక్క పరిరక్షణ గురించి సంఘాలలో పని చేస్తున్నటువంటి వారందరూ కూడా బాగా తెలుసుకొని మీసంఘాల ద్వారా ప్రజా చైతన్య కార్యక్రమాలలో భాగంగా మీరంతా కలిసి ప్రతి మారుమూల ప్రాంతాలలోనూ ప్రతి విద్య వ్యవస్థ లోను ప్రతి ఆరోగ్య వ్యవస్థలోనూ ప్రతి రైతు మరియు మహిళా సంఘాలతో కలిసి మీరు ముందుండి ప్రతి ఒక్కరినీచట్టం పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని మీకు తోడుగా ఎల్లవేళల నేను ఉంటానని తెలియజేశారు. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమానికి ఆహ్వానితులుగా కడప జిల్లా వినియోగదారుల రక్షణ మండలి కార్యదర్శి బి.గురుమూర్తి, బద్వేల్ పట్టణ అంబేద్కర్ భవన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బి.జకరయ్య , డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి జి.నాగార్జున బద్వేల్ పట్టణ దళిత సీనియర్ నాయకుడు ఆర్ ఓబయ్య,డి బిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్‌చిన్నయ్యబద్వేల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఉద్యోగి పందిటి ఓబయ్య మరియు ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్‌ప్రొటెక్షన్‌ఫోరం స్టేట్ కమిటీ నాయకులు వై ఓబయ్య,కె.రాజు స్టేట్ వైస్‌ప్రెసిడెంట్‌ఎన్ చిరంజీవి,స్టేట్‌ఎడ్యుకేషన్ కమిటీ ప్రెసిడెంట్, కే ఏసురత్నం(ప్రవీణ్ కుమార్) స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కే జనార్దన్,బద్వేల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గొడుగునూరు మహేష్ బాబు,ఓబులాపురం సునీల్,కడప డిస్టిక్ బి.కోడూరు మండల ప్రెసిడెంట్ కే చిన్నయ్య,తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేశారు.


విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పెటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దుప్పట్లు స్వీట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా , ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఏపీ జాయింట్ సెక్రెటరీ మేకల వెంకటన్న నిరాశయుల వసతి గృహము ఓపెన్ షెల్టర్ హోమ్ ,నందమూరి నగర్, నంద్యాల జిల్లా నందు అనాథ పిల్లలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల గురించి పిల్లలకు వివరించారు కొత్తపల్లి ఎల్లయ్య మాదిగ కొత్తపల్లి, దేవిశెట్టి హరీష్ బాబు, పేరూరు విజయ్, టి.ఎస్ టీఎస్ సత్యం, బి . రవి, ఎన్. రామయ్య, జె.రత్నరాజు, ఎం.హరి ప్రసాద్ , శోభారాణి ,మేకలరవి ,సి.కె కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మానవ హక్కులపై అవగాహన



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివారం ఎన్ఎస్ఎస్-8 ప్రోగ్రాం అధికారి రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948లో యునివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ను ఆమోదించిగా, ప్రతి ఏటా డిసెంబర్ 10వ తేదీన మానవ హక్కుల దినోత్సవంగా పాటిస్తున్నారన్నారు. అలాగే భారత దేశంలో 1994 నుంచి మానవ హక్కుల పరిరక్షణ చట్టం అమల్లో ఉందన్నారు. మానవుడు సంఘ జీవి, సమాజంతో సంబంధం లేకుండా మనుగడ సాగించడం దుస్సాధ్యం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలతో జీవించినప్పుడే మానవ జీవితాలకు సార్థకత అన్నారు. మానవహక్కులు పాటించడంతో పాటు పరిరక్షణకు, ప్రచారం కల్పించడంలో విధ్యార్థుల పాత్ర చాలా కీలకమని వివరించారు. విధ్యార్థి దశ నుంచే వీటి గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌కోఆర్డినేటర్‌మధుసూదన్, అధికారులు అనూష రాజ్ పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలోకి 25 కుటుంబాలు చేరిక

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని కంసల వీధిలో బట్టు కాసయ్య ఆధ్వర్యంలో కండక్టర్ కాశయ్య, ఓం, సంగీత శ్రీను, శ్రీహరి, సుభాషిని, పద్మావతమ్మ, ఖాదర్ బాషా, అన్వర్ భాష తదితరులు టిడిపి నుండి 25 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో చేరాయి. జగనన్న పరిపాలనకు ఆకర్షితులమై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. పోరుమామిళ్ల పట్టణం ఉద్దిగట్ట వీధిలో ఎన్నో సంవత్సరాల నుండి డ్రైనేజీ సమస్య మరియురోడ్డు సమస్యతో ప్రజలు చాలా ఇబ్బంది పడే వారని, ఎన్ని ప్రభుత్వాలు మారినను ఆ సమస్య తీరలేదన్నారు. వర్షం వస్తే ఇళ్ళ ముందర మురుగునీరు చేరడం వలన ఆ వీధి ప్రజలు నరకయాతన అనుభవించే వాళ్ళని తెలిపారు. అలాగే కంసల వీధిలో కూడా రోడ్డు లేక అవిది వాసులు చాలా ఇబ్బంది పడే వారన్నారు. ప్రస్తుతము జగనన్న ప్రభుత్వంలో డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మరియు సిమెంట్ రోడ్లతో సమస్యలు తీరాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాషా మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్ రాళ్లపల్లి నరసింహులు హబీబ్ భాషా చాపాటి సాయి నారాయణ రెడ్డి షరీఫ్ ఓబన్న భూతప్ప సుబ్బారావు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు



## శూలం ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్‌న్యూస్** : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 41 వ వార్డు సూపర్ బజార్ వీధిలో ఆదివారం శూలం శివప్రసాద్, వికసిత ఫౌండేషన్‌ఫౌండర్‌శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు తెలుగు దేశం పార్టీ స్థానిక నియోజకవర్గ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఆయన పార్టీ కం డువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024లో తెలుగుదేశంపార్టీనిగెలిపించాలనికోరారు. ప్రొద్దు టూరు అభివృద్ధి విషయములో తనకు ఒక విజన్ వుందని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ గెలిచే అవకాశాలు వున్నందున తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు వి. ఎస్. ముక్తియార్, ఈ. వి. సుధాకర్ రెడ్డి, జబీవుల్లా, పాణ్యం సుబ్బరాయుడు, నల్లబోతుల నాగరాజు, బండి భాస్కర్ రెడ్డి, శ్రీదేవి, స్థానిక నాయకులు,వార్డు ప్రజలు, పాల్గొన్నారు.



# ఎస్పీఎఫ్ కార్యాలయంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరులోని ఎస్పీఎఫ్ కార్యాలయం నందు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టపరమైన న్యాయపరమైన సామాజికపరమైన హక్కుల పరిరక్షణకు మానవాళి నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ఈరోజు మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తుందని ఐక్యరాజ్య సమితి డిక్లరేషన్ ప్రకారం ప్రతి పౌరుడికి ఆర్థిక సామాజిక సాంస్కృతి రాజకీయ హక్కుల గురించి ఈరోజు నా అవగాహన కల్పిస్తుందని ఐక్యరాజ్య సమితి నినాదం సమానత్వం పాటించి అసమాన తలను తగ్గించండి మానవ హక్కులను ముందుకు తీసుకెళ్లండి అని వీటి యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి మనిషి జీవించడానికి కొన్ని హక్కులు కావాలి అవి జాతి కుల భాష ప్రాంతీయత మతానికి అతీతంగా ఉండాలని పైడిపల్లి తెలియజేశారు

# నాటు సారా విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్

**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :** నిషేధిత నాటు సారాను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని ఆదివారం సాయంత్రం నిమ్మనపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి ఎస్సై రామకృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలం లోని ముస్టూరు గ్రామం గౌనువారిపల్లెకు చెందిన శ్రీరాములు (60), గత కొంత కాలంగా గ్రామంలోని స్థానికులకు నాటు సార విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి శ్రీరాములు ఇంట్లో సోదాలు నిర్వహించగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న12 లీటర్ల నాటు సారా సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితుని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారణ అనంతరం అతనిపై అక్రమంగా నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్నాడని కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

# కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ సమస్యలతో ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఎందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలంలోని జగన్ కాలనీలో కాపురం ఉంటున్న శ్రీనివాసులు భార్య వి పార్వతి 55 కుటుంబ సమస్యల కారణంగా జీవితం పై విరక్తి చెంది మనస్థాపంతో ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి బాధితురాలని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటుంది. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు

# నిశ్చితార్థ వేడుకల్లో వైకాపా ప్రముఖులు

**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఒక కళ్యాణ మండపంలో నిశ్చితార్థ వేడుకల్లో వైకాపా ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈకార్యక్రమాల్లోభాగంగా ఆదివారంపోలేపల్లి లక్ష్మి నారాయణ రెడ్డి కూతురు నిశ్చితార్థ వేడుకలో మున్సిపల్ ఇంచార్జి వై.ఎస్.మనోహర్ రెడ్డి సార్, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు హాజరయ్యి ఒకటి కాబోయే జంటకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలోనూర్బాస్ దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు రసూల్,జె.సి.ఎస్ ఇంచార్జి చంద్రమౌళి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్సిబిఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్లాంకెట్స్ (దుప్పట్లు )వితరణ



**పులివెందుల మేజర్న్యూస్ :** దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు సమకూర్చిన బ్లాంకెట్స్ (దుప్పట్ల) ను దివ్యాంగులకు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలోహాలు గంగాధర్ రెడ్డి చింత కుంట సుదీకర్ రెడ్డి వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి తదితరులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్సిడిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి, వికలాంగుల నెట్వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఆర్సిడిఎస్ కార్యవర్గ సభ్యులు చప్పిడి కృష్ణారెడ్డి , రెడ్డి యూత్ నాయకులు ప్రదీప్ రెడ్డి, శివమోహన్ రెడ్డి, వికలాంగుల నెట్వర్క్ సభ్యులు వెంకటసుబ్బయ్య, గంగయ్య, మహేశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లె మండలం తాటిగుంటపల్లి గ్రామం కొత్తపల్లి నందు తాటిగుంటపల్లి ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి నానమ్మ నాగులమ్మ దశదిన ఖర్మ కార్యక్రమానికి హాజరై సంతాపం తెలియజేసిన మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి , పెద్దివీడు సర్పంచ్ నాగి రెడ్డి ,తాటిగుంటపల్లి సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, ఆరం రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడెమ్ నాగభూషణం ,ఎంపీటీసీ ఆంజనేయులు , గడికోట బాబు వెంకట సుబ్బారెడ్డి, చెన్నా రెడ్డి పల్లె బాబు, మాదిరెడ్డి గారి పల్లె జనార్దన్ రెడ్డి, మట్లి రమేష్ గ్రామస్తులు,పాల్గొన్నారు.

# 16న టెన్నికాయిట్ ఏంపికలు

**పులివెందుల మేజర్న్యూస్ :** రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనడానికి వైఎస్ఆర్ జిల్లా జుట్టును 16వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు డియస్ఏ క్రీడా మైదానంలో ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా టెన్నికాయిట్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 15 సంవత్సరాల నిండిన పురుష మహిళల క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చని మంజు పేర్కొన్నారు.. డిసెంబర్282930తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైనక్రీడాకారులు పాల్గొనవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.. రవాణాచార్జీలుట్రాన్స్పోర్ట్అలివేన్సులుఅసోసియేషన్ భరిస్తుందని పేర్కొన్నారు.. ఒరిజినల్ ఆధార్ కార్డు రెండు ఫొటోస్ తో హాజరు కావాలని కోరారు.

# 27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మెబాట

**– ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) స్పష్టం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈనెల 27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మెబాట పట్టనున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ఉద్యోగ కార్మికులనురాష్ట్రప్రభుత్వం పర్మినెంట్ చేయాలని,అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్డ్,అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని,డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు,స్కూల్ స్వీపర్లకు తదితరులకు హెల్త్ అలవెన్స్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని,కరోనా విపత్తులో పనిచేసే మరణిం చిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షలు చెల్లించాలన్నారు.మస్టర్ పాయింట్ల దగ్గర బాత్రూ ములు ఏర్పాటు చేయాలని,పారిశుద్ధ్య,ఇంజ నీరింగ్,కార్మికులకు విశ్రాంతిభవనం ఏర్పాటుచేయాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లాఆర్గనైజింగ్సెక్రటరీమస్తాన్, మదనపల్లి అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, రత్నమ్మ, వాసు,మధు, పృధ్విరాజ్, నాగరాజు,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తొగట వీర క్షత్రియుల కార్తీక మాస వనభోజన మహోత్సవం



**కడప మేజర్న్యూస్ :** తోగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ ఆధ్వర్యంలో రాజంపేట రోడ్డులోని కనుమలోపల్లిలో ఉన్న 108 శివ లింగాల మహాశివుని సన్నిధిలో నిర్వహించిన తొగటవీ రక్షత్రియుల కార్తీక వనభోజన మహోత్సవం వైభవంగా జరిగింది. వందలాదిమంది తొగటవీర క్షత్రియ కుల బాంధవులు ఉత్సాహంగా కుటుంబ సమేతంగా వనభోజన మహోత్సవంలో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూను ఆట,పాటలు ,కుల ప్రముఖుల సందేశాలతో ఎంతో ఉత్సాహంగా వనభోజన కార్యక్రమం సాగింది. పాటల పాటల్లో గెలుపొందిన మహిళలకు పిల్లలకు బాలు మొబైల్స్ అధినేత చారు సుబ్బరాయుడు చారు బాలకృష్ణ, వారిచే బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముద్రించిన క్యాలెండర్ను కుల బాంధవుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం అత్యంత సుచిగా, రుచిగా తయారు చేసిన వనభోజనాన్ని కుల బంధువులు అరగించారు. అనంతరం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహా రావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు కోశాధికారి టేకూరి సుదర్శన్ ,ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం పల్లా బాల చౌడన్న ,దోండ్ల వెంకటరమణ, డాక్టర్ బండారు శ్రీనివాసులు, బొలిశెట్టి వెంకటస్వామి తదితరులు కుల బాంధవులను సాధరంగా ఆహ్వానించారు. కడప నగర శాఖ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తొగటవీ ర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర అధ్యక్షులు కళ్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావులు తెలిపారు. తొగటవీర క్షత్రియుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ మోత్కూరు సుజాత , మోత్కూరు సుబ్బరాయుడు తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి బందా శంకర్, ప్రొద్దుటూరు తొగటవీర క్షత్రియ ఉద్యోగులు వృత్తిని పునుల సంఘం అధ్యక్షులు ఈడెం లక్ష్మీనారాయణ, గోవిందు నాగరాజు, సిఆర్ఐ సునీల్, సంగినాదం ఆంజనేయులు,గాలి పుల్లయ్య, బొమ్మి శెట్టి చంద్రశేఖర్, బండారు శ్రీనివాసులు, గంజికుంట రఘురామయ్య, కాల్వ వాగేష్, టేకూరి పుష్పంగద, పోలిశెట్టి రఘురామయ్య ,పోలిశెట్టి రెడ్డయ్య, కొరకుటి సుబ్బరాయుడు వెలిగండ్ల సుబ్బరాయుడు గోవిందు వెంకటరమణ కుండా శ్రీనివాసులు, పల్లా మురళీకృష్ణయ్య, గోవిందు ఎద్దుల కొండ్రాయుడు, సుంకర శివశంకర్ చెంగా పద్మనాభం,బడిగింజల రంగనాయకులు, బొలిశెట్టి వెంకటసుబ్బయ్యబండికృష్ణయ్య కొరకుటి వెంకట సుబ్బన్న కాలా వెంకటరమణ, ఉప్పు శేషయ్య ఇడెంరామమునయ్య,చౌడం సూరిబాబు, తోలు బందులజగదీశ్వరప్రసాద్,బడికించల వేణుగోపాల్, మహిళలుజమ్మలమడుగు,ప్రొద్దుటూరు రాజంపేట, బద్వేలు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



# కళాకారులకలను నిరూపించుకునే ఛాన్స్

ఒక్క ఛాన్స్ కామెడీ షో ఆడిషన్స్ - పలు జిల్లాల నుంచి పాల్గొన్న కళాకారులు - కళాకారుల కలను నిరూపించుకునే ఛాన్స్





**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శిల్పారామం లో ఆదివారం కళాకారుల కలలను నిరూపించుకు నేందుకు ఒక్క ఛాన్స్ కామెడీ షో కార్యక్రమాన్ని మా ఊరి సినిమా హీరో మహేష్, ఏపీ జీరో ఫోర్ రామాపురం సినిమాడైరెక్టర్ హేమారెడ్డి ఆధ్వర్యంలో ఒక్క ఛాన్స్ కామెడీ షోను నిర్వహించారు. ఒక్క ఛాన్స్ కామెడీ షోకు పలు జిల్లాల నుండి దాదాపు 300 మంది పైన కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులకు ఆడిషన్స్ నిర్వహించారు. ఈ యాడ్సెన్స్ కు న్యాయనిర్ణేతలుగా మహేష్ ,వేమారెడ్డిలు పాల్గొని వారి కలలను గుర్తించి కొంతమంది కళాకారులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూఒక్కరూపాయిడబ్బుఖర్చు కాకుండా, ఎటువంటి రికమండేషన్లు లేకుండా, సొంత టాలెంట్ ఉన్న కళాకారులను బయటికి తీసుకురావాలన్నదే ఈ ఒక్క ఛాన్స్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎంతోమంది కళాకారులు ఉన్నప్పటికీ వారి కళలను బయట పెట్టుకోలేక అలా మగ్గిపోతుండడం వారిని వారి కలలు నెరవేర్చుకు నేందుకు ఈ ఒక్క ఛాన్స్ కామెడీ షో అన్నారు. ఈ షో ఆడిషన్స్ కు ఇంత పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మా ఊరి సినిమా టీమ్ మెంబర్స్ మాచిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మురళి, పటాన్, రాఘవేంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,రమేష్, రాజు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి కూలిన గోడను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో దాదాపు వెయ్యి మంది విద్యార్థినిలు చదువుకుంటు న్నారు అని హాస్టల్ భవనానికి భద్రతగా ఉన్న ప్రహరీ గోడ కూలిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న పట్టించుకునే వారు ఎవరు లేరని ఆవేదన వ్యక్తం చేశారు.చుట్టూ దట్టమైన పొదలు,కంపచెట్లు ఉండడంతో రాత్రి సమయంలో విద్యార్థినీలు అత్యవసర సమయాలలో వారు మరుగుదొడ్లు వైపు వెళ్లాలంటే కూడా ఎప్పుడు ఏం జరుగు తుందో అటువైపు నుండి ఎవరు వస్తారు అని భయాం దోళనలతో విద్యార్థినిలు ఉన్నారని అన్నారు.ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారు ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థినిలకు రక్షణగా ఉండేందుకు ప్రహరీ గోడను, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు సురేష్, రామ్మోహన్, కిషోర్, బాలకృష్ణ,రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు



# భారత కమ్యూనిస్టు పార్టీ నూతన పట్టణ కార్యదర్శి ఎన్నిక

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలో శనివారం నాడు స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాలలో సిపిఎం పార్టీ నిర్వహించిన విస్తృత సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆధ్వర్యంలో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన పట్టణ సీపీఎం పార్టీ కార్యదర్శిగా గోపాల్ దాస్. ఏసుదాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన పట్టణ పార్టీ కమిటీ ఎన్నికసీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి గోపాలదాస్.ఏసుదాస్, దాసరి.విజయ్ , వినయ్ కుమార్, భాగ్యమ్మ నరేంద్ర, హుస్సేన్ వలి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు మాట్లాడుతూ పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం నిశ్చితంగా పనిచేసే పార్టీ యొక్క సిద్ధాంతాలను ఆచరిస్తూ పేదవారికి అండగా ఎర్రజెండా ఉందని ప్రజలకు ప్రతి ఒక్క కార్మికుడికి గ్రామాలలో పట్టణాలలో ఉన్న



వారికి కమ్యూనిస్టు పార్టీ యొక్క విశిష్టతను సిద్ధాంతాలను వారి వద్దకు తీసుకెళ్తూ కమ్యూనిస్టు పార్టీ నీ ముందుకు తీసుకెళ్తామని తెలిపారు అంతే కాకుండా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యక్రమాలు అలాగే స్థానిక పట్టణంలో పార్టీ యొక్క సిద్ధాంతాలకు లోబడి సొంత కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా కడప ఉక్కు ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అన్నారు. విద్యార్థి , యువతకు ,కార్మికులకు సంజీవని లాంటిదన్నారు. ఉద్యోగ ఉపాధి పరిశ్రమ కడప ఉక్కు ద్వారానే ఇక్కడి యువతకు సాధ్యం అన్నారు. పార్లమెంటు సాక్షిగా నిస్సిగ్గుగా కడప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాధ్యం కాదని కేంద్రం చెప్పడం ఘోరం అన్నారు. కానీ పార్లమెంటులో మన ఎంపిలు దీని పై ఖండించక పోవడం మరింత దారుణం అన్నారు. రాష్ట్రంలోని వైఎస్‌ఆర్సీపీ , టీడీపీ పార్టీలు కడప ఉక్కు పై స్పష్టమైన వైఖరి తెలపాల న్నారు. అలా కాకుండా ఓటు బ్యాంకు రాజకీయంగా కడప ఉక్కును వాడుకుంటే మాత్రం ఇక్కడి ప్రజలలో చరిత్రహీనులుగా నిలిచిపోతారన్నారు. పార్లమెంటు లో కేంద్రాన్ని నిలదీయాలి అన్నారు.ఈ సమావేశానికి పార్టీ సభ్యులు, దివాకర్ , కమల్ భాష ఆదాము , ప్రభాకర్,దస్తగిరి,హాజీవలి , తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలంటూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

- రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ వి. రమణ

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పకృతి వల్ల పంట నష్టపోయిన వైయస్సార్ కడప జిల్లా రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ఆదుకునేందుకు ముందుకు రాకపోవడం చాలా అన్యాయమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి. రమణ అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా రైతు సేవ సమితి మైదుకూరు నియోజకవర్గ సభ్యులతో కలిసి మైదుకూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాలు పడక పంటలు ఎండిపోయి రైతు పంట నష్టపోతే కర్నూలు జిల్లాగా ప్రకటించి రైతులు ఆదుకోకపోవడం,గత పది రోజుల క్రితం మిచెంగ్ తుపాను వల్ల గాలి వాన వల్ల కోత దశకు వచ్చిన పంటలు నీట మునిగి రైతు నష్టపోతే తుఫాను పొయ్యి వారం రోజులుప్రభుత్వఅధికారులు నష్టపోయిన రైతుల పంట పొలాల పరిశీలనకు ఇంత వరకు రాకపోవడం రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఏ రూపంలో సాయం చేస్తామని చెప్పకపోవడం చాలా దుర్మార్గమని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా కడప జిల్లా



నివాసి అయి కూడా జిల్లా రైతులను ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం చాలా అన్యాయం అని ఆయన అన్నారు. రైతు నష్టపోతే రైతు ఒక్కరే కాకుండా సమాజంలోని ప్రజలకు ప్రతి ఒక్కరి కూడా దాని ప్రభావం పడుతుందని రైతు పంటలను ఒక సీజన్ పండించకపోతే తిండి గింజల ధరలు ,కూరగాయల ,ఆకుకూరల ధరలు పెరిగి ప్రతి ఒక్కరికికూడారైతునష్టపోయిన ప్రభావం పడుతుందనికావునప్రభుత్వాలువెంటనే రైతును ఆదుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి. రమణతోపాటు మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు రామాంజ నేయులు పట్టణ అధ్యక్షులు రామ్మోహన్ ,కాజీపేట మండల శాఖ అధ్యక్షులు లక్ష్మయ్య ,కత్తి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# లింగాయతి సంఘంలో వనభోజన మహోత్సవం కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా ఆదివారం శ్రీ రంగ నాథ స్వామి దేవస్థానం నందు శ్రీ వీర శైవ గురుజంగమ లింగాయతి సంఘము ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది ముందుగా శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి వారికి అభిషేకం, పూజాకార్యక్రమం లు జరిగినవి. తర్వాత చిన్నారులకు, మహిళలకు ఆటల పోటీలు జరిపి గెలుపొందిన విజేతలకు బహుమతులను అంగడి నాగేంద్ర, విరుపాక్షి కోటయ్య ల సౌజన్యముతో ప్రధానం చేయడం జరిగింది. తర్వాత వనభోజన కార్యక్రమం లో అందరికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగడి నాగేంద్ర, సుంకర వీరయ్య, చాట్ల వీరభద్రయ్య, కార్తీక్, చాట్ల రవిశంకర్, శేఖర్, నటరాజ్,మల్లికార్జున, చంద్రశేఖర్,సుధాకర్, ఈశ్వరయ్య, రవికుమార్, విజయ్,చట్టా బిందెశ్వర్ తదితరులు పాల్గొన్నారు



# మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** శబరిమల యాత్రకు పాదయాత్రగా వెళుతున్న అయ్యప్ప భక్తులకు మార్గమధ్యంలో వైకాపా నాయకులు కలిసి పాదయాత్ర విజయవంతానికి సంఘీభావం తెలియజేశారు. శబరిమల అయ్యప్పస్వామి దివ్యక్షేత్రం నకు 7 వ సారి పాదయాత్ర తో దాదాపు 500 కిలోమీటర్ ల మహా యాత్ర కు వెళుతున్న లింగాల మండలం అంబకపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు మరియు అయ్యప్ప గురు స్వామి శ్రీ బండి శ్రీనివాస రెడ్డి బృందాన్ని కదిరి పట్టణం వద్ద కలిసి వారి పాదయాత్ర దిగ్విజయం కావాలని మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి,మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు ఖాద్రీ నరసింహ స్వామి ఆలయ ఛైర్మెన్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# లూథరన్ చర్చిలో పాటల పాడుతున్న క్రైస్తవ యువతీ యువకులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్ ఏ ఎల్ సి చర్చి నందు ఆదివారం క్రిస్మస్ పండగను పురస్కరించుకొని క్రైస్తవ యువతీ యువకులు పాటలను దేవుని ఉపదేశాన్ని చక్కగా పాటల రూపంలోవివరించారు.ముఖ్యంగారానున్నక్రిస్మస్ పండగను పురస్కరించుకొని పూర్తిస్థాయిలో క్రైస్తవ దేవాలయాన్ని అలంకరింపజేసి ఘనంగా చిన్నారులచేతపాటలనుపాడించి ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాను, రత్నం, ప్రభాకర్, ప్రకాష్ ,భాస్కర్ ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.





రైల్వే కోడూరు మేజర్ న్యూస్: కడప నగరానికి చెందిన మర్రి నందినిని 14 వయసు గల అమ్మాయి కొంత కాలంగా ఆరోగ్యము సరిలేక కడప ఆసుపత్రి లో చేర్చారు.అమ్మాయికి డాక్టర్ థయి రాడ్ అని మెడిసిన్స్ ఇచ్చినా తగ్గక పోవడంతో మళ్ళీ టెస్ట్స్ చేయగా కిడ్నీస్ ప్రాబ్లెమ్ అని అర్జెంట్ తిరుపతి కి వెళ్లి చుపించుకోమని ,డాక్టర్ తెలపగా వారు దిక్కుతోచని పరిస్థితిలో బాధపడుతుంటే వారికి తెలిసిన ఒక వ్యక్తి రైల్వే కోడూరు కి పోయి మందల నాగేంద్రని కలవండి, అతను మీకుసాయం చేస్తాడని చెప్పాడు .వారు అనంతరం అతనితో ఫోన్లో మాట్లాడి ఉదయం కలిసారు . వెంటనే అతను స్పందించి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుకి తెలియ చేయగా ఆయన వెంటనే స్పందించి స్విమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ తో మాట్లాడి అడ్మిట్ చేయించి వెంటనే చికిత్స చేయాలని డాక్టర్ కు చెప్పారు. మాలాంటి పేదవారిని ఆదుకొని మా బిడ్డ ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే కె. శ్రీనివాసులు అన్నకు, మాకు సహాయ సహకారాలు అందించిన ఎపి టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్రకు ధన్య వాదములు వారి కుటుంబ సభ్యులుతెలియ జేస్తున్నారు.



కడప నగరంలోని 37వ డివిజన్, 20వ డివిజన్ లో టిడిపి లో భారీగా చేరిన ప్రజలుకడప ఇనాయత్ ఖాన్ తాలిం (ఆల్మాస్ పేట సర్కిల్ )లో, హౌసింగ్ బోర్డు కాలనిలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టిడిపి ఇంచార్జీ మాధవి రెడ్డి సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్న ప్రజలు

కడప ఇనాయత్ ఖాన్ తాలిం (ఆల్మాస్ పేట సర్కిల్ )లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టిడిపి ఇంచార్జీ మాధవి రెడ్డిప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, చంద్రబాబు నాయుడు అవశ్యకత గురించి ప్రజలకు వివరించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టిడిపి ఇంచార్జీ మాధవి రెడ్డికామెంట్స్... వైసిపి ప్రభుత్వం పైన ప్రజల్లో పూర్తిగా పెరిగిపోయిన వ్యతిరేకత..వైసీపీకి కాలం చెల్లింది.ప్రజలు తగిన గుణ పాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయి.ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారు ప్రజలు....రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు గెలవడం ఖాయం...వైసిపి పరిపాలనాలో ప్రజలు విసిగిపోయారు.కడప నగరంలో రోడ్లు అస్తవ్యస్తంగా మారిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు....నగరం మొత్తం ఎక్కడ చూసినా గుంతలమయం....కడప నగరంలో అభివృద్ధి కుంటుపడింది.అభివృద్ధి చెందాలంటే ఒక నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యం...టిడిపి పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు....నగరంలో కొద్దిపాటి వర్షానికే బెంబేలెత్తిపోతున్న ప్రజలు....అమాయక ప్రజల స్థలాలు నగరం మొత్తం కబ్జాలకు గురయ్యాయి...నగరంలో ఎక్కడ చుసిన భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ గా డిప్యూటీ సియం అంజాద్ బాషా....

# ఇంటి నుంచి వెళ్లిపోయిన జంగాల ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు

- తల్లిదండ్రులు, ఇద్దరు పిల్లలు సహా
- దువ్వూరు స్టేషన్లో కేసు నమోదు
- వారి ఆసూకి తెలపండని ఎస్ఐ ప్రకటన



**దువ్వూరు, మేజర్న్యూస్:** ఏ కారణం చేతనో ఇంటి నుంచి వెళ్లిపోయిన వారి కుటుంబ సభ్యులవివరాలు తెలపండంటూ దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దువ్వూరు మండలం మూడిండ్లపల్లె గ్రామానికి చెందిన జంగాల ప్రతాప్ రెడ్డి (35) అతని భార్య జంగాల సునిత (31), కుమార్తె జంగాల రుషిక (6), కుమారుడు జంగాల రేవంత్ రెడ్డి (4) అనే వారు శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయారు. వారు వెళ్ళే సమయంలో జంగాల సునిత ఆకు పచ్చ చీర,పాప తెలుపు రంగు గౌను దాని మీద నల్లని బోట్లు కలిగి ఉంటాయి. బాబు రంగు చొక్కా,బ్లూ రంగు జీన్స్ ప్యాంటు కలిగిన దుస్తులు ధరించి ఉన్నారని ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఆయనతెలిపారు.ఎవ్వరికైనా ఆసూకి తెలుస్తే పోలీసులకు 9121100622 సెల్ నెంబర్ కుసమాచారం అందించాలని కోరారు. ఏ కారణం చేతనో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారని , వారి ఆసూకి తెలిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఎస్ఐ శ్రీనివాసులు వివరించారు.

# 16న టెన్నికాయిట్ ఏంపికలు

**పులివెందుల మేజర్న్యూస్ :** రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొన డానికి వైఎస్ఆర్ జిల్లా జుట్టును 16వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు డియస్ఏ క్రీడా మైదానంలో ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా టెన్నికాయిట్ కార్యనిర్వాహక కార్యదర్శి మంజు ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 15 సంవత్సరాల నిండిన పురుష మహిళల క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చని మంజు పేర్కొన్నారు.. డిసెంబర్ 28 29 30 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనవలసి ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.. రవాణా చార్జీలు ట్రాన్స్పోర్ట్ అలివేన్సులు అసోసియేషన్ భరిస్తుందని పేర్కొన్నారు.. ఒరిజినల్ ఆధార్ కార్డు రెండు ఫొటోస్ తో హాజరు కావాలని కోరారు.

# గంటా నరహరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చావనవారి పల్లి పంచాయతీలో చీరల పంపిణీ



**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని చవనవరి పల్లి పంచాయతీలో చవనవారి పల్లి అరుంధతి వాడలో టిడిపి నేత గంటా నరహరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం తేదీన చీరలు పంపిణీ కార్యక్రమం లో సర్పంచ్ కోటయ్య, ఎంపీటీసీ గోంటు సురేష్, చవన పాపయ్య నాయుడు, కేశినేనిశ్రీను,గ్రామస్తులసమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులు టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు , ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, అరుంధతి వాడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు, గంటా నరహరి గారు చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల మహిళలు ఉత్సాహంగా గంట నరహరి గారి సేవా కార్యక్రమాల్ని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మార్గాని సోమశేఖర్ నియామకం



**మదనపల్లె,మేజర్న్యూస్ :** అఖిలభారతీయవిద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్రాష్ట్రఉపాధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా,పెద్దమండ్యంమండలానికి చెందిన డాక్టర్ మార్గాని సోమశేఖర్ నియమి తులయ్యారు.దేశ రాజధాని ఢిల్లీలో డిసెంబర్ (7,8,9,10) జరుగుతున్న జాతీయ మహాసభలలో ఈ విషయాన్ని ప్రకటించారు.గతంలో విద్యార్థి కార్య కర్తగా,తిరుపతి నగర అధ్యక్షులుగా,జిల్లా ప్రొఫెషనల్ స్టూడెంట్స్ కన్వీనరుగా,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా పనిచేశారు.తిరుపతి జిల్లా ప్రముఖుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఆయన ఎంబీఏ పీహెచ్ డీ పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా సోమశేఖర్మాట్లాడుతూఏబీవీపీరాష్ట్రఉపాధ్యక్షులుగావిద్యార్థులు ఎదుర్కొం టున్నసమస్యలపై,విద్యావిధానాలపై,మెరుగైనసమాజం కోసం పనిచేస్తానని, నాపై నమ్మకం ఉంచి బాధ్యత అప్ప గించిన జాతీయ,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏబీవీపీరాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికైన సోమశేఖర్కు పలువురు బిజెపి,ఏబీవీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలి సుబ్బారెడ్డి ఇంట్లో అల్పాహార విందుకు హాజరైన బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్** : ఆదివారం నాడు రాజంపేట మండలం చెన్నిళ్లుగారిపల్లి గ్రామ నివాసి మాజీ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ పోలి సుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్ద అల్పాహారం విందు లో పాల్గొని భవిషత్తులో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయడానికి 2024 ఎనికల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ గెలుపు కోసం కలిసి పనిచేయడానికి కార్యాచరణ కోసం చర్చించినా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు , ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

